# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper









సంపుటి : 01 | సంచిక : 130 | శనివారం | 23-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


## డ్రాగన్ తర్వాత ఆ జానర్‌కు గుడ్ బై



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'డ్రాగన్'. తాజాగా ఈ సినిమా నుంచి గ్లింప్స్ రిలీజ్ అవ్వగా.. నెట్టింట సూపర్ రెస్పాన్స్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ అప్పుడే స్టార్ట్ చేసిన ప్రశాంత్ నీల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని భారీ యాక్షన్ జానర్‌కు గుడ్ బై చెప్పనున్నట్లు తెలిపాడు. ఇప్పటికే ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో వచ్చిన కేజీఎఫ్, కేజీఎఫ్ 2, సలార్ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుని కాసుల వర్షాన్ని కురిపించాయి. ఇప్పుడు అదే జానర్‌లో రాబోతున్న 'డ్రాగన్' చిత్రంపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.

అయితే.. ఒకపక్కా ప్రశాంత్ నీల్ వరుస హిట్స్ అందుకుంటున్నాడు అనే టాక్ ఉన్నా.. మరో పక్కా మాత్రం ఒకటే జానర్‌తో విసుగుచెందుతున్నారు కొందరు నెటిజన్లు. కేజీఎఫ్ మొదలు ఇప్పుడు రాబోయే డ్రాగన్ వరకు కూడా అదే డార్క్ భారీ యాక్షన్ జానర్‌తో విసుగుచెందిన నెటిజన్లు కొత్త కథ కావాలంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రశాంత్ నీల్.. ఇకపై భారీ యాక్షన్ జానర్‌కు గుడ్ బై చెప్పబోతున్నట్లు అన్నట్టు ప్రకటించడం విశేషంగా మారింది. అయితే.. ప్రభాస్ సలార్ 2 కూడా లైన్‌లో ఉండగా.. డ్రాగన్, సలార్ 2 అనంతరం కొత్త కథను తెరకెక్కించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుండగా.. నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఓటీటీలోకి మమ్ముట్టి, మోహన్‌లాల్ 'పేట్రియాట్'..




మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం యొక్క డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది.

మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

## బన్నీ తో సినిమా నిజమే



మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్ కాంబోలో ఓ భారీ ప్రాజెక్ట్ రాబోతున్నట్లు గత కొద్ది కాలంగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబోలో ఓ యాక్షన్ డ్రామా వస్తున్నట్లు పుకార్లు షికారు చేస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా.. బాసిల్ జోసెఫ్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఈ క్రేజీ కాంబోపై వస్తున్న వార్తల గురించి బాసిల్ జోసెఫ్ మాట్లాడుతూ.. అల్లు అర్జున్ లాంటి ఒక పెద్ద స్టార్ హీరోతో సినిమా చేయడం అనేది చాలా పెద్ద విషయమని, దానికి సుదీర్ఘమైన ప్రక్రియ అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి భారీ ప్రాజెక్టులను పట్టాలెక్కించాలంటే స్క్రిప్ట్ వర్క్ నుండి ప్రీ-ప్రొడక్షన్ వరకు ఎంతో సమయం, పక్కా ప్రణాళికకావాలని చెప్పారు. ఖచ్చితంగా సరైన సమయం వచ్చినప్పుడు ఈ సినిమా మొదలవుతుందని ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కథ లేదా ఇతర మరిన్ని వివరాలను తాను వెల్లడించలేనని చాలా చాకచక్యంగా సమాధానం ఇచ్చారు. కాగా.. ప్రస్తుతం అల్లు అర్జున్ తన మోస్ట్ అవైటెడ్ మూవీస్ అట్లీ 'రాకా', లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న 'ఏ-23' షూటింగ్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా.. బాసిల్ జోసెఫ్ కూడా తన తదుపరి చిత్రాల పనుల్లో ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్ సెట్ అయితే మాత్రం ఇండియన్ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు క్రియేట్ అవ్వడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు.



## నమ్మిన వాళ్లనే మోసం చేస్తున్న మనోజ్

రా కింగ్ స్టార్ మంచు మనోజ్ నటిస్తున్న వరుస ప్రాజెక్టులలో 'డేవిడ్ రెడ్డి' ఒకటి. ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్‌పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమా రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్‌తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ మూవీ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో ఈ దసరా పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. హీరో మనోజ్ పుట్టిన రోజు కావడంతో.. ఆ సందర్భంగా 'డేవిడ్ రెడ్డి' సినిమా టీజర్ రిలీజ్ చేశారు.

ఈ టీజర్ గమనిస్తే.. 1897 నుంచి 1920 మధ్య బ్రిటీష్ పాలనా కాలం నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలోని ప్రతి విజువల్, ప్రతి షాట్, నటీనటుల ఎంపిక.. ఇలా అన్ని విషయాల్లో హై క్వాలిటీ మేకింగ్ వ్యాల్యూస్ కనిపిస్తున్నాయి. మహాత్ముడి అహింసా మార్గానికి భిన్నంగా హింసా మార్గాన్ని ఎంచుకుంటాడు డేవిడ్ రెడ్డి. అమాయక భారతీయుల్ని హింసిస్తున్న ఆంగ్లేయులపై ప్రతి దాడులు చేస్తూ వారికి దడ పుట్టిస్తాడు. దేశంలో నెహ్రూ, బోస్ వంటి అగ్ర నాయకులు డేవిడ్ రెడ్డి గురించి తెలుసుకుంటూ ఉంటారు. మరోవైపు డేవిడ్ రెడ్డి రూపంలో తమ సామ్రాజ్యానికి పొంచి ఉన్న ప్రమాదం గురించి లండన్‌లోని బ్రిటీష్ ఇంటెలిజెన్స్ వార్ రూమ్‌లో చర్చలు జరుగుతుంటాయి.

50 బెటాలియన్లలోని 2 వేల మందిని ఒంటరిగా ఎదుర్కొన్న డేవిడ్ రెడ్డి సాహసం, దేశాన్ని మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్న అతని వ్యక్తిత్వం బ్రిటీషర్స్‌ను ఆకర్షిస్తుంది. డేవిడ్ రెడ్డిని తమ కోసం పనిచేసేలా ఒప్పించాలని బ్రిటీషర్స్ ప్లాన్ చేస్తారు. అమాయకుల్ని కాపాడే డేవిడ్ రెడ్డి దేశాన్ని ఎందుకు మోసం చేయాలనుకున్నాడు?, భారతీయులే అతన్ని అరెస్ట్ చేయాలని ఎందుకు కోరుకున్నారు?, డేవిడ్ రెడ్డి అంతిమ లక్ష్యం ఏంటి, బ్రిటీష్ యువతితో అతని ప్రేమ కథ ఎలా సాగింది...? ఇలాంటి అంశాలతో టీజర్ ఆద్యంతం ఆసక్తి కలిగించింది. డేవిడ్ రెడ్డి కాదు రాక్షస రెడ్డి అని బ్రిటీషర్స్ భయంతో చెప్పడం అతని క్యారెక్టర్‌లోని వైల్డ్ నెస్‌ను చూపిస్తోంది. మొత్తంగా ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ సినిమాపై క్యూరియాసిటీ పెరిగేలా చేసింది.

## త్రిప్తి డిమ్రి సరికొత్త అవతారం




బాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ త్రిప్తి డిమ్రి 'యానిమల్' సినిమాలో జోయాగా నటించి దేశవ్యాప్తంగా ఎంతటి క్రేజ్ తెచ్చుకుందో అందరికీ తెలిసిందే. ఇందులో రణ్‌బీర్ కపూర్ ప్రియురాలిగా బోల్డ్ లుక్‌తో ఇండస్ట్రీని షేక్ చేసిన ఈ భామ.. ఆ తర్వాత గ్లామర్ పాత్రలు చేసినప్పటికీ సరైన హిట్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ 'స్పిరిట్'లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో పాటు త్రిప్తి.. బాలీవుడ్ గ్లామర్ క్వీన్‌తో కలిసి 'మా బెహెన్' చిత్రంలో కీలక పాత్రలో కనిపించనుంది. ఇందులో ఆమె త్రిప్తి (జయా) తల్లిగా రేఖా పాత్రలో నటిస్తుండగా.. సురేష్ త్రివేణి తెరకెక్కిస్తున్నారు. గతంలో త్రిప్తి, బాలీవుడ్ ఎవర్ గ్రీన్ గ్లామర్ క్వీన్ మాధురి కాంబోలో వచ్చిన 'భూల్ భూలయ్యా-3' బాక్సాఫీసు వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఇక ఇప్పుడు వీరిద్దరి కాంబోలో సరికొత్త చిత్రం రాబోతుండటంతో ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ అయింది.

ఈ కథ తల్లీ కూతుళ్ల బంధం చుట్టూ తిరగబోతోందని టాక్. అయితే ఇది సాధారణ కథ కాదు. కుటుంబ సంబంధాలు, తరతరాల మధ్య వచ్చే విభేధాలు, వారసత్వం వల్ల ఫ్యామిలీలో తలెత్తే ఘర్షణలు, వాటిలో ఉండే ప్రేమను వినోదాత్మకంగా చూపించబోతున్నారట. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్, ట్రైలర్ త్రిప్తి సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఈ లుక్ చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇన్నాళ్లు గ్లామర్ డాల్‌లా కనిపించిన త్రిప్తి.. ఇందులో చపాతీ కర్ర చేతిలో పట్టుకుని నుదుటిన బొట్టు, చుడిదార్‌లో పక్కా మధ్యతరగతి గృహిణిలా కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె లోని ఈ కొత్త యాంగిల్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ఈచిత్రం థియేటర్స్‌లో కాకుండా నేరుగా ఓటీటీలోకి రాబోతుండటం విశేషం. 'మా బెహెన్' హక్కులను ప్రముఖ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా.. జూన్ 4నుంచి స్ట్రీమింగ్ అందుబాటులోకి రాబోతున్నట్లు కూడా త్రిప్తి ప్రకటించింది.

BCINEET OTT DISTRIBUTION RELEASE

సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 130 | శనివారం | 23-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# అంగరంగ వైభవంగా సినీ ప్రముఖుల చేతుల మీదగా

# "ఆత్మకథ" టైటిల్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్



వారాహి ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై సోమేష్ నిర్మాతగా శ్రీనివాస్ బంద్రెడ్డి రచనా దర్శకత్వంలో రానున్న చిత్రం ఆత్మ కథ – యాన్ అన్ టోల్డ్ స్టోరీ. సినీ ప్రముఖులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేతుల మీదగా ఈ చిత్ర టైటిల్, అలాగే ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. జెమిని సురేష్ హీరోగా రూప హీరోయిన్ గా చేయగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ గారు, నటుడు కె.వి ప్రదీప్, నటి కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. శ్రేయాంశ్ సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి గోపి డిఓపిగా చేయగా రాఘవేంద్ర రెడ్డి ఎడిటింగ్ చేశారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ... "నేను ఇతర భాషలలో కూడా సినిమాలు చేశాను. ప్రతి సినిమాకు నా వెనుక ఉండి నన్ను సపోర్ట్ చేస్తూ వచ్చిన వ్యక్తి మా అన్నయ్య ప్రసన్న గారు. చెప్పిన బడ్జెట్ లో ఒక సినిమా చేశాను అంటే దానికి ఎంతో మంది సహకారం ఉండటం వల్లనే. అలాగే చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ సమయంలో నాకు ఎంతో సహాయం చేసిన వ్యక్తి రామకృష్ణ అన్నయ్య. ఈ చిత్ర నిర్మాత మా ఇంటి ఓనర్, ఆయన కుమారుడే ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. సినిమాకు డబ్బింగ్ తప్పించి మిగతా అన్ని పనులు నేను ఇంట్లోనే చేసుకుంటాను. మా పిల్లలు కూడా మంచి టెక్నీషియన్స్. దాని వల్ల నా నిర్మాతకు బడ్జెట్ తగ్గుతుంది. నా ప్రతి కథ, డైలాగ్స్ నేనే రాసుకుంటా. పోస్ట్ ప్రొడక్షన్ నేనే చేసుకుంటా. నిర్మాత ఇచ్చిన డబ్బు తీసుకున్నాను. కళామ్మ తల్లి నాకు, నా కుటుంబానికి అన్నం పెట్టింది. చాలా చిన్న స్థాయి నుండి ఇక్కడ వరకు వచ్చాను.



నిరంతరం ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటాను. సినిమాకు నటీనటులు, సంకేతాక నిపుణులు సినిమాకు బాగా సహకరించారు. ఈ సినిమాను అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ..."వారాహి ఎంటర్టైన్మెంట్స్ వస్తున్న ఆత్మకథ చిత్రం ఒక సామాన్యుడిది. దర్శకుడు శ్రీనివాస్ తమ పిల్లలు కూడా ఇదే ఇండస్ట్రీలో ఉండటంతో వారి సహాయంతో నిర్మాతకు బడ్జెట్ పెరగకుండా ఈ సినిమాకు ఎంతో బడ్జెట్ తగ్గించి వేడి చేశారు. అలాగే నిర్మాత, సంగీత దర్శకుడు కూడా సొంతవారు కావడం విశేషం. రసమయి బాలకిషన్ గారు ఈ కార్యక్రమానికి రావడం సంతోషకరం. జెమిని సురేష్ మొదటి నుంచి చాలా కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి. రామక్రిష్ణ గారు చిత్ర పరిశ్రమకు చాలా సేవ చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరూ బావుండాలని, అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు కెవి ప్రదీప్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమంలో పాల్గొనడం, అందరిని కలవడం చాలా సంతోషం. నిర్మాత సోమేష్ గారితో నాకు ఎంతో కాలం నుండి మంచి అనుబంధం ఉంది. ఆయన కొడుకు ఈ సినిమాకు సంగీతం అందించడం చాలా ఆనందకరం. శ్రేయాంశ్ మంచి స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను. సురేష్ తో కలిసి గతంలో పని చేశాము. ఆయన ఈ సినిమాతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను. థియేటర్ కి వెళ్ళి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారు మాట్లాడుతూ... "ఆత్మకథ చిత్ర టైటిల్ లాంచ్ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన చిత్ర బృందానికి నా ధన్యవాదాలు. ఎన్నో చిత్ర కార్యక్రమాలకు వచ్చాను కానీ ఈ చిత్ర టైటిల్ నన్ను ఎంతగానో ఆకర్షించింది. ఈరోజుల్లో ఇటువంటి కథను ప్రేక్షకులకు చెప్తున్న శ్రీనివాస్ గారికి చాలా ధైర్యం. ఇటువంటి దర్శకులు దొరకడం నిర్మాతకు అదృష్టం. చిన్న వయసులో సినిమాకు సంగీతం అందించిన శ్రేయాంశ్ కు ఆల్ ది బెస్ట్. జెమిని సురేష్ మంచి నటుడు. విజయ లక్ష్మి గారు నాకు ఎంతోకాలం నుండి పరిచయం. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు సమ్మెట గాంధీ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. దర్శకులు నాకు కథ చెప్పినప్పుడు ఆ కథలో ఆత్మ నేను అని చెప్పినప్పుడు సినిమాలో నేను కనిపిస్తానా అనుకున్న కాని సినిమా అంతా నా చుట్టూ తిరుగుతుంది అని సంతోషించాను. కేవలం 3 లొకేషన్స్ లో ఈ సినిమా ఇంత గొప్పగా చేయడం పెద్ద విషయం. నటీనటులు, సాంకేతిక నిపుణులు చాలా కష్టపడి ఈ సినిమా చేశారు. ఈ సినిమాకు మంచి విజయం ఇచ్చి నిర్మాతకు కాలుస వర్షం కురవాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి కరాటే కళ్యాణి మాట్లాడుతూ... " అమ్మాయిల కలల రాకుమారుడు జెమినీ సురేష్ గారి కోసం నేను ఈ కార్యక్రమానికి వచ్చాను. ఈయనకు మంచి పాట పడితే ఆయన స్థాయి వేరేలా ఉంటుంది. ఈ రోజుల్లో నిర్మాతను బాగా చూసుకునే దర్శకులు దొరకడం చాలా కష్టం. అటువంటి దర్శకులు శ్రీనివాస్ గారు జెమిని సురేష్ కు హీరోగా మంచి అవకాశం ఇచ్చారు. ఈ వేదిక మీద ఉన్న అందరూ చాలా గొప్పవారు. పవన్ కళ్యాణ్ గారు నమ్మిన వారాహి అమ్మవారి పేరుపై బ్యానర్ ఉండటంతో అమ్మవారి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయి. సినిమాలో సంగీతం చాలా బావుంటుంది అని అనుకుంటున్నాను" అన్నారు.

నటుడు కుమనన్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. దర్శకులు శ్రీనివాస్ గారికి మొహంలో ఎప్పుడూ నవ్వుతూ ఉండే ఒక కల ఉంటుంది, ఆ నవ్వుకి ఆర్టిస్టులు అందరూ ఒప్పేసుకుంటారు. తన కుటుంబం సభ్యులతో అలాగే నిర్మాత కుటుంబం సభ్యులతో కలిసి పనిచేస్తూ చేయించుకుని ఈ సినిమా చేసిన శ్రీనివాస్ గారికి మంచి పేరు రావాలని, సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సురేష్ ఇంకా పైకి ఎదగాలని కోరుకున్నాను, అలాగే గాంధీ గారు అంటే నాకు ఎంతో అభిమానం. మా ప్రయాణం సైరా నరసింహారెడ్డి చిత్రం నుండి ఉంది. ఆయన ఘంటసాల గారిలా పద్యాలు పడతారు. సినిమాను థియేటర్కు వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ... "సెప్టెంబర్ 7, 2005న హైదరాబాద్‌కు వచ్చి యాంకర్, డబ్బింగ్ ఆర్టిస్ట్, క్రియేటివ్ డైరెక్టర్ స్థాయి నుంచి కష్టపడి ఈరోజు 'ఆత్మకథ' సినిమా ద్వారా ప్రధాన హీరోగా మారాను. హీరోగా అవకాశం ఇచ్చిన దర్శకుడు శ్రీనివాస్, నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాత సోమేష్, అలాగే తదుపరి చిత్రం 'బ్లాక్ మెయిల్' నిర్మాత అవినాష్ కూనపరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు. సమ్మెట గాంధీ, కరాటే కళ్యాణి, హీరోయిన్ రూప, డీఓపీ గోపి, ఎడిటర్ సతీష్, 'వేదిక' డైరెక్టర్ రాజవంశీ, స్నేహితులు హేమంత్, ప్రకాష్‌లను ధన్యవాదాలు. అరుణాచలంలో గిరి ప్రదక్షిణ చేసి వచ్చిన వెంటనే నాకు ఈ సినిమాలో హీరోగా అవకాశం రావడం పూర్తిగా శివుడి ఆశీర్వాదంగా భావిస్తున్నాను. తెలుగు సినిమా అనేది ఇంట్లో వేడి అన్నంలో తినే పప్పు, ఆవకాయ, నెయ్యి లాంటిది. ఒక ఇంట్లో జరిగే కథగా రూపొందిన 'ఆత్మకథ' కామన్ మ్యాన్ ఎమోషన్స్, భయం, వినోదంతో కూడిన అద్భుతమైన కుటుంబ కథా చిత్రం. గత 20 ఏళ్లుగా నన్ను ఆదరించిన జెమినీ కిరణ్ గారికి, సహాయకులకు, మీడియాకు పాదాభివందనాలు. ఈ సినిమాను తప్పకుండా థియేటర్లలో చూసి ఆదరించాలని ప్రేక్షకులను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

నటీనటులు : జెమిని సురేష్, రూప, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ, సమ్మెట గాంధీ, షకలక శంకర్, తాగుబోతు రమేష్, ధనరాజ్, నాగ మహేష్, బలగం విజయలక్ష్మి, శ్రీనివాస్ నాయుడు తదితరులు.

సాంకేతిక నిపుణులు :
కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, దర్శకత్వం : శ్రీనివాస్ గుండ్రెడ్డి
బ్యానర్ : వారాహి ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
నిర్మాత : అర్ధం వారాహి సోమేష్
సంగీత దర్శకుడు : శ్రేయాంశ్
ఎడిటర్ : రాఘవేంద్ర రెడ్డి
డిఓపి : గోపి
లిరిసిస్ట్ : ఉమా వంగూరి (యుఎస్ఎ)
విఎఫ్ఎక్స్ : చరణ్ గుండ్రెడ్డి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : బాబా శంకర్
పబ్లిసిటీ డిజైనర్ : దాడి త్రినాథ్
యాక్షన్ : దేవరాజ్ మాస్టర్
కొరియోగ్రఫీ : రెక్కీ మాస్టర్
పిఆర్వో : మధు విఆర్
డిజిటల్ మార్కెటింగ్ : డిజిటల్ దుకాణం

BCINEET
OTT DISTRIBUTION RELEASE

సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE


GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 130 | శనివారం | 23-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# కార్మికులకు ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు మరో వరం

# ఫిలిం ఫెడరేషన్ కు భవనం నిర్మించి ఇస్తానని హామీ



సినీ కార్మికులకు అండగా నిలబడటంలో ఎప్పుడూ ముందుంటారు ప్రముఖ నిర్మాత, దర్శకులు చదలవాడ శ్రీనివాసరావు. చిత్రపురి కాలనీకి కోట్లాది రూపాయల రుణం ఇచ్చి ఆ కాలనీ బ్యాంక్ ఆక్షన్ కు వెళ్లకుండా కాపాడారు చదలవాడ శ్రీనివాసరావు. వందలాది సినీ కార్మికుల కుటుంబాల సొంతింటి కలను బతికించారు. ఇప్పుడు సినీ కార్మికులకు మరో వరాన్ని ఇచ్చారు చదలవాడ శ్రీనివాసరావు. ఫిలిం ఫెడరేషన్ కు సొంత భవనం నిర్మించి ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన హామీ పట్ల ఫెడరేషన్ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ చదలవాడ దాతృత్వం, గొప్ప సేవా గుణాన్ని ప్రశంసించారు.

ఏపి ఫిలిం డెవలప్ కార్పొరేషన్ లో బోర్డు ఆఫ్ డైరెక్టర్ గా నియమితులైన చదలవాడ శ్రీనివాసరావును ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు తమకు శాశ్వత భవనం లేదనే విషయాన్ని శ్రీనివాసరావు గారి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సినీ కార్మికులను ఒకే తాటి మీదికి తీసుకుని వచ్చి వారికి ఉపాధి కలిగే విధానాన్ని విధానాన్నిప్రవేశ పెట్టేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ నాయకుల విజ్ఞప్తికి స్పందించిన చదలవాడ శ్రీనివాసరావు ప్రభుత్వం నుంచి స్థలం సేకరించుకోమని, ఆ స్థలంలో అన్ని సౌకర్యాలతో దేశంలో మరే సినీ ఫెడరేషన్ కు లేనంత మంచి భవనం నిర్మించి ఇస్తానని, ఈ భవనం కోసం ఎవరినీ రూపాయి విరాళం అడగవద్దని సూచించారు. మహానటుడు ఎన్టీఆర్ పేరు మీద ఈ భవనం నిర్మించి ఇస్తానని చదలవాడ అన్నారు.



ఈ సందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు సినిమా పరిశ్రమ బాగుండాలంటే కొన్ని సూత్రాలను పాటించాలని సూచించారు

1. అన్ని సినిమాలు పర్సెంటేజ్ విధానంలో ఆడాలి
2. ప్రతి నిర్మాతకు హీరో డేట్లు తప్పని సరిగా యాభై నుండి అరవై రోజులు ఇవ్వాలి
3 హీరోకు పారితోషికం సినిమా నిర్మాణ సమయంలో కొంత ఇచ్చి సినిమా విడుదలైన తరువాత

మిగిలిన డబ్బులు చెల్లించే విధానాన్ని నిర్మాతల మండలి, నిర్మాతల సెక్టార్ పరస్పర అవగాహన కలిగి పాటించాలి.

4. మన పూర్వ పద్ధతిలో ఫైనాన్షియర్ బ్రతికే విధి విధానాలు పాటించాలి. ఫైనాన్షియర్ బ్రతికితే సినిమా కూడా బ్రతుకుతుంది.
5. డైరెక్టర్స్ నిర్మాత, దర్శకుడు ఇద్దరు కూర్చుని మాట్లాడుకుని కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ ఎలా తగ్గే విధివిధానాలు పాటించాలి.
6. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ బాగా తగ్గించుకుంటూ సీనియర్ స్టాండర్డ్ నిర్మాతలను నిలబెట్టుకోవాలి.
7. ఫెడరేషన్ నిర్మాతకు ఏ ఇబ్బంది కలగకుండా తగినంత సహకారాన్ని అందించాలి.
8. నిర్మాత బాగుంటేనే ఎక్కువ సినిమాలు తీయగలుగుతారు. తద్వారా సినిమా కార్మికులకు చేతినిండా పని దొరికి వారి కుటుంబాలు ఆనందంగా ఉంటాయి.
9.షూటింగ్ సమయంలో డబ్బులు వృథా చేయకుండా లో కార్వాన్ విధానాన్ని సాధ్యమైనంతగా తగ్గించి నిర్మాతకు భారం తగ్గించాలి.



ఈ విధివిధానాలు పాటిస్తే అంపశయ్య మీద ఉన్న తెగులు సినిమా పరిశ్రమకు ఊపిరి ఆడే అవకాశం ఉంటుందని చదలవాడ శ్రీనివాసరావు సూచించారు

ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ మాట్లాడుతూ సినిమా కార్మికులకోసం ఎంతో గొప్ప సహాయ సహకారాలు ఇస్తున్న చదలవాడ శ్రీనివాసరావు గారికి తెలుగు కార్మికులంతా రుణపడి ఉంటారని అన్నారు.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చదలవాడ శ్రీనివాసరావు లాంటి మనసున్న గొప్ప వ్యక్తి తెలుగు సినిమా పరిశ్రమలో ఉండటం తెలుగు సినిమా పరిశ్రమ చేసుకున్న అదృష్టమని అన్నారు.

ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్, మాతృదేవోభవ దర్శకుడు కె. అజయ్ కుమార్, డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీఎన్ ఆదిత్య, దర్శకుడు రామ్ ప్రసాద్, సముద్రలతో పాటు డిఓపి యూనియన్ నుండి భీముడు, ప్రొడక్షన్ అసిస్టెంట్ యూనియన్ డి. వెంకటకృష్ణ , పి.ప్రసాద్ బాబు, లైట్ మ్యాన్ యూనియన్, కె. శ్రీనివాస్, ఈశ్వర రెడ్డి , జూనియర్ ఆర్టిస్టు యూనియన్ స్వామి గౌడ్ ,రవీందర్, రవి, ప్రొడక్షన్ మహిళా వర్కర్స్ యూనియన్ లలిత, రైటర్స్ అసోసియేషన్ ఉమర్జీ కుమరన్ చిత్రపురి కాలనీ యూనియన్ జనరల్ సెక్రటరి ..పి.యస్.యన్. దొర, అలహరి, రమేష్ మరికొందరు ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 130 | శనివారం | 23-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## హనుమాన్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై వరుణ్ సందేశ్, జెమిని సురేష్ ప్రధాన పాత్రలలో

## శ్రీనివాస్ గుండ్రెడ్డి దర్శకత్వంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా "బ్లాక్ మెయిల్" చిత్ర ప్రారంభం



హనుమాన్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై వరుణ్ సందేశ్, జెమిని సురేష్ ప్రధాన పాత్రలలో శ్రీనివాస్ గుండ్రెడ్డి దర్శకత్వంలో పూజా కార్యక్రమాలతో ఘనంగా "బ్లాక్ మెయిల్" చిత్ర ప్రారంభం

వరుణ్ సందేశ్, జెమిని సురేష్ ప్రధాన పాత్రలలో హనుమాన్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై అవినాష్ కూనపరెడ్డి నిర్మాతగా శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన దర్శకత్వంలో ప్రారంభమైన చిత్రం బ్లాక్ మెయిల్. పూజా కార్యక్రమాలతో నేడు హైదరాబాద్ లోని ప్రసాద్ లో ఈ చిత్ర ప్రారంభం ఘనంగా జరిగింది. పృథ్వీరాజ్, సమ్మెట గాంధీ, నాగ మహేష్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. జి ఎస్ చక్రవర్తి రెడ్డి సినిమాటోగ్రఫీ చేస్తున్న ఈ చిత్రానికి రాఘవేంద్ర రెడ్డి ఎడిటర్ గా చేస్తుండగా, ఎస్ వి మల్లిక్ తేజ సంగీత దర్శకుడుగా పనిచేస్తున్నారు. ఈ చిత్ర స్క్రిప్ట్ నిర్మాతల చేతుల మీదుగా దర్శకునికి అందించగా ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట గారు మొదటి క్లాప్ కొట్టారు. సీనియర్ నిర్మాత భరద్వాజ్ గారు కెమెరా స్విచ్ ఆన్ చేయగా జెమిని సురేష్ గారి తల్లి ఎం వెంకట సుబ్బ లక్ష్మి గారు మొదటి షాట్ దర్శకత్వం చేశారు. ఈ కార్యక్రమానికి నటుడు రక్షిత్ అట్లూరి, నటి శ్రీలు తదితరులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనివాస్ గుండ్రెడ్డి గారు మాట్లాడుతూ... "అందరికి నమస్కారం. మా సినిమాకు సపోర్ట్ చేస్తూ ఈ కార్యక్రమానికి వచ్చిన మీడియా వారికి, మమ్మల్ని సపోర్ట్ చేస్తూ వచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు. మంచి ప్రాజెక్ట్ ను నమ్మి నా చేతిలో పెట్టిన నిర్మాతలకు కృతజ్ఞతలు. నాకంటూ ఒక గుర్తింపు ఇచ్చింది మీడియా వారే, ఈ సినిమాకు మీ ప్రమోషన్ మంచి ఫలితం ఇస్తుంది" అన్నారు.

నటుడు వరుణ్ సందేశ్ మాట్లాడుతూ... "మా సినిమా బ్లాక్ మెయిల్ చిత్ర ప్రారంభానికి వచ్చిన అందరికీ థాంక్స్. నాకు దర్శకులు చాలా కాలంగా పరిచయం. ఆయన ఈ కథ చెప్పినప్పుడు మంచి కంటెంట్ తో సినిమా వస్తుంది అని అర్థం అయింది. నిర్మాతలకు, అతిథులకు నా థాంక్స్. త్వరలో చిత్ర షూటింగ్ మొదలవబోతుంది" అన్నారు.

నటుడు జెమిని సురేష్ మాట్లాడుతూ... "బ్లాక్ మెయిల్ చిత్రంతో వరుణ్ సందేశ్ గారితో కలిసి నటించబోతున్నారు. ముఖ్యంగా చిత్ర నిర్మాతకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నిర్మాతగానే కాకుండా ప్రతి మార్గంలో ఆయన అండగా నిలిచారు. నేను హీరోగా తొలి చిత్రం దర్శకత్వం చేసిన శ్రీనివాస్ గారు ఈ చిత్రంలో మంచి పాత్ర ఇవ్వడం ఆనందంగా అనిపించింది. అలాగే నాతో కలిసి నటిస్తున్న ప్రతి నటీనటులకు, అతిథులకు నమస్కారాలు తెలియచేసుకుంటున్నాను. నాతో స్క్రీన్ షేర్ చేసుకుంటున్న వరుణ్ సందేశ్ గారికి ప్రత్యేకంగా థాంక్స్. ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అద్భుతంగా ఉండబోతుంది. మా సినిమాకు నా మీడియా సోదరులు సపోర్ట్ చేయవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

సంగీత దర్శకుడు మల్లిక్ తేజ మాట్లాడుతూ... "నన్ను బ్లాక్ మెయిల్ చిత్రానికి సంగీత దర్శకుడుగా ఎంపిక చేసుకున్నందుకు దర్శక నిర్మాతలకు, నటీనటులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించేందుకు నా వంతు ప్రయత్నం నేను చేస్తాను. అందరూ మా సినిమాకు సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు.

30 ఇయర్స్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ... "దర్శకుడు అడిగితే ఎంత రిస్క్ అయినా చేసే వ్యక్తి వరుణ్ సందేశ్. సహాయం చేయడంలో ముందుండే వ్యక్తి జెమిని సురేష్. వారితో కలిసి నటించడం సంతోషకరం. ఈ సినిమాలో పని చేయడం నా సొంత కుటుంబంలోని వ్యక్తులతో పని చేసినట్లు ఉంటుంది, ఎందుకంటే అందరూ నా వాళ్ళే. బ్లాక్ మెయిల్ అనే టైటిల్ చాలా క్యాచీగా ఉంది. స్క్రీన్ ప్లే చాలా బావుంటుంది. నిర్మాత అవినాష్ మనుషుల పట్ల ఎంతో ఆప్యాయతగా మెలిగే వ్యక్తి, ఆతిథ్యం అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమాలో మంచి పాత్రలు, పాత్రధారులు ఉండబోతున్నారు. ఈ సినిమా గొప్ప విజయం సాధించవలసిందిగా కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు నాగ మహేష్ మాట్లాడుతూ... "నాకు బ్లాక్ మెయిల్ చిత్రం ద్వారా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్న అవినాష్ గారికి ఆల్ ద బెస్ట్. అలాగే నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకులు శ్రీనివాస్ గారికి ధన్యవాదాలు. వరుణ్ సందేశ్ గారికి ఈ సినిమా మరో మంచి విజయం ఇవ్వాలని కోరుకుంటున్నాను. తోటి నటీనటులతో కలిసి నటించడం సంతోషకరం. సినిమా మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

ఏసిపి విద్యా సాగర్ గారు మాట్లాడుతూ... "మీడియా వారికి నమస్కారం. హనుమాన్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై రానున్న బ్లాక్ మెయిల్ చిత్రం మంచి విజయం సాధించాలని, వరుణ్ సందేశ్ గారికి మరొక హ్యాపీ డేస్ లా, అలాగే జెమిని సురేష్ గారికి మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను. అలాగే ఈ సినిమాలో నటించిన నటీనటులకు, సాంకేతిక బృందం వారికి మంచి పేరు రావాలని, నిర్మాత అవినాష్ గారికి కనకవర్షం కురవాలని కోరుకుంటున్నాను" అన్నారు.




నిర్మాత అవినాష్ మాట్లాడుతూ... "మా బ్లాక్ మెయిల్ చిత్ర ప్రారంభానికి వచ్చిన అతిథులకు, మీడియా వారికి చాలా థాంక్స్. నేను ఈ సినిమా రంగంలోకి రావడానికి ఒక ముఖ్య కారణం 200 కుటుంబాలకు పని కలిగించవచ్చు అని. ఇంకొకటి తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుంది అని నమ్ముతున్నాను. నా సినిమాకు వచ్చే లాభాలలో 10% మా సినిమా కోసం పని చేసిన టెక్నీషియన్స్ కి ఇస్తాను అని మీడియా సమక్షంలో నటిస్తున్నాను" అంటూ ముగించారు.

తారాగణం : వరుణ్ సందేశ్, జెమినీ సురేష్, పృథ్వీ రాజ్, సమ్మెట గాంధీ, నాగ మహేష్ తదితరులు.

కథ, స్క్రీన్‌ప్లే,దర్శకత్వం: శ్రీనివాస్ గుండ్రెడ్డి
నిర్మాత: అవినాష్ కూనపరెడ్డి
బ్యానర్: హనుమాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ
సినిమాటోగ్రఫీ: జీఎస్ చక్రవర్తి రెడ్డి
సంగీత దర్శకుడు : ఎస్వీ మల్లిక్ తేజ
ఎడిటర్: రాఘవేంద్ర రెడ్డి
కాస్ట్యూమ్ డిజైనర్ : భావన పోలేపల్లి
స్టిల్స్ : బి శ్రీకాంత్ రెడ్డి
పిఆర్ఓ: మధు విఆర్
డిజిటల్ మార్కెటింగ్ : డిజిటల్ దుకాణం